

100 రోజుల పాలన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని టీడీపీ నాయకుడు ఇప్పిలి తిరుమలరావు ఇప్పిలి వీధి పరిసర ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేసి ఇంతవరకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు.

– సత్యంన్యూస్, శ్రీకాకుళం


సంచలన సాయంకాల పత్రిక

# సత్యం

https://www.satyamdaily.net/

శనివారం 21-9-2024

సంపుటి: 20 సంచిక: 153

పేజీలు: 4 వెల: రూ.1




# ఆ నెయ్యి కావాలంటే.. నిబంధనలు వర్తిస్తాయి!

- స్వచ్ఛమైన నెయ్యి.. ఓ అందమైన అబద్ధం
- టీటీడీ కంటే ఎక్కువ ధరకు మనం కొంటున్న నెయ్యి పరిస్థితీ ఇదే
- గతంలో సరఫరా చేసిన సంస్థలనూ అనుమానించాల్సిందే
- టీటీడీ సొంతంగా తయారుచేసుకోపోవడమే అనర్థాలకు మూలం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

టీటీడీ వివాదం... అగ్నికి ఆర్ఘ్యం తోడవడమంటే ఇదే. ఆర్ఘ్యం అంటే నెయ్యి. హోమాలు, యాగాలు చేసినప్పుడు నిప్పును రాజేయడానికి ఈ నెయ్యిని వాడుతారు. దాంతో వర్షాలు కురుస్తాయా? దేవుళ్లు కరుణిస్తారా? అనే విషయం కాసేపు పక్కన పెడితే ఇప్పుడు అదే నెయ్యి దేశంలో హిందువుల మనోభావాలను మంటలా రగిలిస్తోంది. మొన్నటి వరకు అధికారంలో ఉన్న పార్టీని ఆ మంటల్లో దహించేస్తుంది. దేశవ్యాప్తంగా టీటీడీ వాడుతున్న నెయ్యిలో యానిమల్

- మిగతా 4లో




for growth. During your time in the company, you have also put in effort and sweat, which will not be ignored. In the days to come, I hope you can continue to maintain a positive attitude, face challenges bravely, and continue to work hard to improve yourself. I believe that with your talents and fighting spirit, you will be able to shine in other fields and achieve greater success.


Finally, let us look forward to and celebrate the successful listing of the company. We believe that with our joint efforts, the company's future will be even more brilliant. Let us work together and strive for a better tomorrow for the company!

IAS Company
September 19, 2024
*"
6:00 pm

దిగువ, మధ్యతరగతి వారందరూ మోసపోయారు

ఇప్పటికీ నమోదుకాని ఫిర్యాదు

తేలుకుట్టిన దొంగల్లా ప్రమోటర్లు


There are only the last 1 hours left before the account is activated. For employees who have not completed activation, please contact the hiring manager as soon as possible to complete the activation procedure. After completing the activation, each employee's work account will be legally protected by the regulatory agency and obtain permanent use rights.

Accounts that have not completed real-name authentication and activation on time will be identified as fake accounts by the system. Your membership level deposit will be returned to the bank account bound to your work account within 7 working days.

Please ask each team leader to actively cooperate with the company, convey this message to each member of their team, and guide each subordinate... Read more

2:56 PM

# 'ఐఏఎస్' బాధితులు జిల్లాలోనే అధికం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఐఏఎస్ యాప్ బాధితులు జిల్లాలో వేలాది మంది ఉన్నట్టు సంస్థ కార్యకలాపాలు నిలిపేసిన తర్వాత వెలుగు చూస్తోంది. కుటుంబంలో సభ్యులంతా ఒకరికి తెలియకుండా మరొకరు ఐఏఎస్ యాప్‌లో పెట్టుబడులు పెట్టి ఖాతాదారులుగా చేరారు. ఈ యాప్‌లో పెట్టుబడులు పెట్టించిన కమిషన్ ఏజెంట్లు ఎవరూ స్పందించడం లేదు. సంస్థ వాట్సాప్ గ్రూపుల్లో వచ్చే మెసేజ్‌లను ఫాలో కావాలని సూచిస్తున్నారు. వివిధ హోదాల్లో కమిషన్లు పొందిన ఏజెంట్లు ఖాతాదారులకు అందుబాటులో లేరు. ఫోన్‌లు స్విచాఫ్ చేసి ఉన్నారు. ఖాతాదారులంతా ఇప్పటి వరకు ఐఏఎస్ యాప్‌లో వచ్చే నిబంధనలను ఫాలో అవుతూ వచ్చారు. సుమారు నాలుగు నెలల పాటు తక్కువ మొత్తాలకు రిటర్న్లు ఇవ్వడం, పెద్ద మొత్తాలకు సమయం పెంచుకుంటూ వచ్చారు. ఈ నెల 13 నుంచి ఐఏఎస్ సంస్థ యాప్ ద్వారా విత్‌డ్రాలను సమయాన్ని 48 గంటల నుంచి 72 గంటలకు, ఆ తర్వాత 120 గంటలుగా చేయడంతో ఖాతాదారులకు ప్రతివారం చివరి రోజున రావాల్సిన విత్‌డ్రాలు నిలిచిపోయాయి. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఐఏఎస్ యాప్‌కు చెందిన కార్యాలయాలు ఉన్నాయి. ఆన్‌లైన్‌లో వచ్చే లింక్ ద్వారా వ్యక్తిగత బ్యాంకు సమాచారం ఇచ్చి కొంత మొత్తాన్ని పెట్టుబడి పెట్టేలా చాటింగ్ ద్వారా పురిగొలిపిన సంస్థ విత్‌డ్రాలు నిలిచిపోయిన తర్వాత ఎవరిని సంప్రదించాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. ప్రతి ఖాతాదారుడికి ఒక ఐడీ నెంబర్ కేటాయించి ఐఏఎస్ యాప్ ద్వారా పెట్టుబడులు పెట్టించడం, విత్‌డ్రాలు చేయించడం జరిగింది. మొదటి నెల రోజులు ఆన్‌లైన్‌లో ఐఏఎస్ యాప్‌లో కార్యకలాపాలు సవ్యంగా జరిగినా పెట్టుబడి పెట్టేవారి సంఖ్య ఎక్కువ కావడంతో పాటు పెట్టుబడి ఎక్కువ మొత్తంలో చేస్తుండడంతో విత్‌డ్రాల సమయాన్ని రెండు నుంచి ఐదు రోజులకు పెంచారు. దీంతో విత్‌డ్రా చేసిన ఐదు రోజులకు నగదు వ్యక్తిగ ఖాతాల్లో జమ కాకపోవడంతో సంస్థ కార్యాలయాలపై అనుమానం వచ్చి వాకబు చేశారు. దీంతో కొందరు కమిషన్ ఏజెంట్లు ఖాతాదారులను నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వినిపించుకోకుండా యాప్‌ల్లో చాటింగ్ చేస్తూ నిలదీయడం ప్రారంభించారు. దీంతో కొందరి ఐడీలను శాశ్వతంగా రద్దు చేసినట్టు తెలిసింది. ఎందుకని కమీషన్ ఏజెంట్లను ఖాతాదారులు ప్రశ్నిస్తే యాజమాన్యం మీ చాటింగ్ వల్ల హర్ట్ అయిందని, అందుకోసమే మీ ఐడీని చాటింగ్ చేయకుండా నిలిపేశారని చెబుతున్నారు.

## గ్రూపుల్లో వాయిస్ మెసేజ్‌లు

బుధవారం వరకు కొందరు కమీషన్ ఏజెంట్లు యాప్ నిర్వాహకులకు వత్తాసు పలుకుతూ బెదిరింపులకు దిగినట్టు కొందరు ఖాతాదారులు చెబుతున్నారు. ఐఏఎస్ ఖాతాదారుల గ్రూపుల్లో వాయిస్ మెసేజ్ పెట్టి సర్దిచెప్పే ప్రయత్నాలు చేస్తూవచ్చారు. గురువారం ఉదయం నాటికి ఐఏఎస్ యాప్ ఆన్‌లైన్ కార్యాకలాపాలు పూర్తిగా నిలిపేశారు. ఈ యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో కనిపించదు. పెట్టుబడి పెట్టాలని నిర్ణయించుకొనే వ్యక్తి ఐఏఎస్ ప్రొవైడర్‌లో వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే ఏపీకే ద్వారా లింక్‌ను ఫోన్‌కు పంపించి యాక్టివేట్ చేయిస్తున్నారు. ఇది యాక్టివేట్ అయిన తర్వాత వ్యక్తిగతంగా కేటాయించిన ఐడీ ద్వారా ఏపీకే ద్వారా ఐఏఎస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని ఎంటర్ కావాల్సి ఉంటుంది. అన్ని ఆర్థిక కార్యకలాపాలు ఆన్‌లైన్‌లోనే నిర్వహించాలి. ప్రస్తుతం ఐఏఎస్ సంస్థ కార్యకలాపాలు నిలిచిపోవడంతో యాప్‌లో రిజిస్ట్రేషన్ నిలిపేశారు. దీంతో ఖాతాదారుల్లో ఆందోళన నెలకొంది. బాధితులంతా వాట్సాప్ గ్రూపుల్లో మోసపోయామంటూ మేసేజ్‌లు

- మిగతా 4లో








- యానిమల్ కొవ్వులో కాలిపోతున్న వైకాపా
- జగన్‌ను మీడియా ముందుకు తెచ్చిన లడ్డూ
- భక్తుల మనోభావాలపై తీవ్ర ప్రభావం
- డిఫెన్స్‌లో పడిపోయిన ప్రతిపక్షం

# సూపర్ 6 కొట్టిన బాబు!

98 రన్స్ వద్ద డిఫెన్స్ బదులు బాబు కొట్టిన షాట్‌కు బంతి కనిపించడం లేదు కూటమి ఎమ్మెల్యేలతో 98వ రోజు మీటింగ్ పెట్టారు. వందరోజుల మైలు రాయిని చేరుకోబోతున్న తమ పాలనపై ప్రజల వద్దకు పండగలా ఎలా తీసుకువెళ్లాలనే చర్చ జరిగింది. చంద్రబాబు పడుతున్న కష్టం, పనిలో ఆయన వేగం, చేసిన మంచిపనులపై పవన్ కల్యాణ్ ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. చివర్లో చంద్రబాబు నాయుడు ఆవేదనతో శ్రీవారి ప్రసాదానికి వాడే నెయ్యిలో యానిమల్ ఫ్యాట్ కూడా వుందని బాధపడుతూ చెప్పారు. క్షణాల్లో అణుబాంబు పొగలా వ్యాపించింది. ఇది నిజమా? అసలు ఆ మాట ఆయన అన్నారా? సంచలనం కోసం ఏదో ఫేక్ వార్త అయ్యుంటుందని అనుకొన్నారు అంతా. కాసేపటికి ఆయన మాట్లాడిన వీడియో బయటకు వచ్చింది. కానీ ఆలోపే సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి.. చంద్రబాబు మహాపాపం చేశారు. దేవుడి ప్రసాదంపై దారుణమైన మాటలు మాట్లాడారంటూ తీవ్రంగా ప్రతిస్పందించారు. ఇటు టిడిపిలో నాయకులు కూడా వారి విమర్శలకు వెంటనే ఎవరూ స్పందించలేదు. అప్పటికి 98 పరుగులు పూర్తి చేసిన బాబు క్రీజు వదిలి ముందుకు వచ్చారు. వైకాపా భలే విసిరింది బంతి అనుకొన్నారు అంతా. తెల్లారింది. మీడియాలో వచ్చిన ఆ వార్తలను జనం చదువుకొన్నారు. చర్చ మొదలైంది. కాస్తా పొద్దెక్కింది, ఆనం వెంకటరమణారెడ్డి మీడియా సమావేశం పెట్టారు. నెయ్యి శాంపిల్స్ మీద చేయించిన ల్యాబ్ రిపోర్టులు బహిర్గతం చేశారు. 98వ పరుగు వద్ద బాబు కొట్టిన బంతి కనిపించక బైర్లు కమ్మినట్లుగా.. వైకాపా మొహాల్లో నెత్తు చుక్క లేదు. ఎలా తలెత్తుకోవాలో కూడా తెలియలేదు.

– సత్యంన్యూస్, శ్రీకాకుళం

కోట్లాది భక్తుల శతాబ్దాల నమ్మకం మీద వైకాపా చేసిన వికృత అపచారంగా దేశం మొత్తం చర్చ మొదలైంది. ఈ వ్యవహారంలో దేశం మొత్తం మీద జగన్మోహన్‌రెడ్డి ఒంటరైపోయారు. అధికార ప్రభుత్వం వందరోజుల పాలన వైఫల్యాలను ఎండగట్టాల్సిన ప్రతిపక్షం ఇప్పుడు తన పార్టీ ప్రతిష్ట ను నిలుపుకోవడం, తన మీద వస్తున్న ఆరోపణలను డిఫెన్స్ చేసుకోవడంతోనే సమయం సరిపోతుంది. చంద్రబాబు రాజకీయమంటే ఇలానే ఉంటుంది. కేవలం వ్యక్తిని నిర్మూలించడం కాకుండా మొత్తం ఆ వ్యవస్థనే లేపేయడంలో చంద్రబాబు దిట్ట. ఆయన కేపబిలిటీని తక్కువ అంచనా వేసి కేవలం సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు, తనకు మధ్య మరెవరూ ఉండక్కర్లేదని జగన్మోహన్‌రెడ్డి నమ్మడం వల్ల ఇప్పుడు వైకాపా తరఫున తిరుపతి లడ్డూ కేసును భుజానికెత్తుకునే బలమైన నాయకత్వం కూడా కనిపించడం లేదు. తిరుపతి లడ్డూలో యానిమల్ ఫ్యాట్ కలిసిందనే ఎక్కువ మంది భక్తులు నమ్ముతున్నారు. అందుకు కారణం.. ల్యాబ్ రిపోర్టును బహిర్గతం చేయడమే.

నెయ్యి సప్లై చేసిన కంపెనీ కాదని చెబుతున్నా, గుజరాత్‌లో ఉన్న ల్యాబ్ కాకుండా దేశంలో మరేదైనా పెద్ద ల్యాబ్ రిపోర్టు కావాలని డిమాండ్ చేయాలన్నా వైకాపాకు ఇప్పుడు జనం మద్దతు అవసరం. వీలైనంత వరకు గుజరాత్ ల్యాబ్ రిపోర్టుపైనే టీడీపీ ఈ వ్యవహారాన్ని ప్రపంచ వ్యాప్తం చేస్తుంది. జగన్మోహన్‌రెడ్డి ఏకపక్ష నిర్ణయాల వల్లే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చింది. పార్టీ వీడి వెళ్లిపోతున్నారని ప్రశ్నిస్తే నాయకులు జనం నుంచి పుడతారని, వారు పోతే వేరొకరు వస్తారని జగన్ పేర్కొనడం ఆయన వ్యవహార శైలికి నిదర్శనం. వంద రోజుల కూటమి పాలనలో వైఫల్యాలు లేవా అంటే.. ఉన్నాయి. కానీ వాటిని జనంలోకి తీసుకువెళ్లే పరిస్థితి ఇప్పుడు తిరుపతి లడ్డూ పుణ్యమాని జగన్‌కు చంద్రబాబు అవకాశం ఇవ్వలేదు. వైకాపా అధినేత జగన్ మోహన్‌రెడ్డి తెలుసుకోవాలసిన అంశం ఏమంటే.. పని చేయకున్న పర్వాలేదు పబ్లిసిటీ పెంచుకోమని ఏ సలహాదారుడు సలహా ఇవ్వలేదు. చంద్రబాబు 100రోజుల పాలన పైన క్రికెటర్ మిథాలి రాజ్, బుల్లితెర నటి ఉదయభాను ప్రచారం చేస్తున్నారు. అధికారం ఉన్నప్పుడు భజనపరులను కాకుండా న్యూట్రల్ మేధావులను, రాజకీయాలకు సంబంధం లేని సెలబ్రిటీలను నిలుపుకోవాలి. ఎన్నికల సమయంలో పనికి వస్తారు. జగన్ ఒక్కరే యుద్ధం చేయలేరు. యుద్ధం చేయడానికి కత్తిలాంటి సర్వ సైన్యాధ్యక్షుడు, సైన్యం, వ్యూహకర్తలు, భటులు,బుర్ర ఉన్న ఆర్థిక వ్యవహారాలు చూసేవాడు ఉండాలి. అంతా నేనే, అంతా నాదే అనే సిద్ధాంతం రాజకీయాల్లో పనికిరాదని ఇప్పటికైనా తెలుసుకోవాలి.

ఒంగోలు పార్లమెంట్ పరిశీలకుడుగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి నియామకం నభూతో నభవిష్యత్. జగన్‌ను ఎవరూ మార్చలేరు. ఇంత దారుణమైన ఓటమి వచ్చిన ఒక జిల్లాలో ఇంకో జిల్లావారి పెత్తనం సహించరని తెలిసి కూడా నెత్తిన పెట్టుకోవడం చూస్తే ఈయనకు ఎవరైనా హాట్సప్ చెబుతారు. ఆయన పట్టుకున్న కుందేలుకు మూడే కాళ్లు. ఇలాగే ఉంటే ఒంగోలులో వైకాపా ఖాతా కూడా తెరవదు. భజన బృందం మీద ఆయనకు ప్రేమ తగ్గదు. ప్రస్తుతం రాష్ట్రంలో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ, తెలంగాణలో చంద్రబాబు సంస్థ హెరిటేజ్ పెట్టుబడులు వంటి అంశాలు ప్రతిపక్షానికి బలంగా ఉపయోగపడేవే. వంద రోజుల పాలనలో చంద్రబాబు ప్రభుత్వం ఫెయిల్యూర్స్ జనంలోకి పట్టుకెళ్లడం అటుంచి ఇప్పుడు తమ ప్రభుత్వంలో జరిగిన ఫెయిల్యూర్‌ను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేయాల్సి వస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో చంద్రబాబు భార్య భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి నిర్వహిస్తున్న హెరిటేజ్ ఫుడ్స్ తెలంగాణలోని షామీర్‌పేటలో రూ.204 కోట్ల పెట్టుబడితో కొత్త ఐస్‌క్రీం ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్, కొత్త ఐస్ క్రీం తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి రూ. 204 కోట్ల పెట్టుబడిని ఆమోదించడం ద్వారా ఐస్ క్రీం మార్కెట్లో తన ఉనికిని విస్తరించుకునే దిశగా ఒక ప్రధాన అడుగు వేసింది. తెలంగాణలోని షామీర్‌పేటలో కొత్త ఐస్‌క్రీం తయారీ కేంద్రాన్ని ఏర్పాటుచేసే ప్రతిపాదనను ఆమోదించిందని కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. ఆంధ్రాలో పెట్టుబడులు పెట్టాల్సిన చంద్రబాబు తెలంగాణలో పెడుతున్నారని ఈపాటికే వైకాపా రచ్చ చేయాలి. కానీ అటువంటి నాయకులు ఏరి? అధికారంలో ఉన్న ఐదేళ్లు ప్రెస్‌మీట్ పెట్టడానికి ముందుకు రాని జగన్మోహన్‌రెడ్డి తిరుమల నెయ్యి వ్యవహారంలో స్వయంగా ఆయనే మీడియా ముందుకు రావాల్సి వచ్చింది. అంటే ఆ పార్టీలో ట్రబుల్ షూటర్ లేడనే అర్థమవుతుంది. టీటీడీకి చైర్మన్లుగా పని చేసిన సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డిలు వాస్తవానికి ప్రెస్‌మీట్ పెట్టాలి. కానీ ఈ అపచారం క్రిస్టియన్ అయిన జగన్మోహన్‌రెడ్డే చేయించారన్న ఆలోచనతో చంద్రబాబు ఓ రాయి విసిరారు. దీంతో జగన్ బయటకు రావాల్సి వచ్చింది. ఆరోపణల పవర్ ఏమిటి? మీడియా కవరేజ్ ఏ స్థాయిలో ఉంటుందనేది మొదటి సారిగా జగన్మోహన్‌రెడ్డికి అర్థమైంది. ఐదేళ్లు పరదాల మాటున సలహాల్రావుల సూచనలతో నెట్టుకొచ్చేసిన జగన్మోహన్‌రెడ్డి నెయ్యి విషయంలో తమ ప్రభుత్వం ఎటువంటి పాపాన్ని మూటకట్టుకోలేదని చెప్పుకోడానికి చాలా ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే దేశమంతటా యానిమల్ కొవ్వు మంటలు చెలరేగిపోయాయి. ఇది ప్రతిపక్షానికి చిన్న డ్యామేజీ కాదు. మరోపక్క ఎన్నికల్లో ఓటమిపాలైన తర్వాత జగన్మోహన్‌రెడ్డి వ్యవహార శైలి నచ్చట్లేదంటూ ఒక్కొక్కరిగా పార్టీ వీడుతున్నారు. మరోవైపు చంద్రబాబునాయుడు జగన్మోహన్‌రెడ్డి పార్టీ మూలాల పైనే దెబ్బ కొట్టాలన్న ఆలోచనతో ఉన్నారు. తన సుదీర్ఘ రాజకీయ చరిత్రలో చంద్రబాబు మొదటి సారిగా మతపరమైన వివాదాన్ని లేవనెత్తారు. ఈ వ్యవహారంలో ఇప్పుడిప్పుడే జగన్‌కు దగ్గరవ్వాలన్ని ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ కూడా దూరం జరిగిపోయింది. బీజేపీతో ఎన్నికలకు ముందే తెగతెంపులైపోయింది. కోట్లాది హిందువుల మనోభావాలకు వ్యతిరేకంగా దేశంలో మరో పార్టీ జగన్మోహన్‌రెడ్డికి మద్దతు తెలుపుతుందని భావించక్కర్లేదు. ఇప్పుడు ఈ ఆపద నుంచి జగన్మోహన్‌రెడ్డి ఒక్కరే పార్టీని ఒడ్డెక్కించలేరు. నెయ్యిలో కల్తీ జరగలేదని మరో ప్రసిద్ధ ల్యాబ్ రిపోర్టు ఇవ్వాలి. అలా ఇవ్వాలంటే టీటీడీయే తమకు సరఫరా అవతున్న నెయ్యిని ఆ ల్యాబ్‌కు పంపాలి. చచ్చినా ప్రభుత్వం ఆ పని చేయదు. గత ప్రభుత్వంలో ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పని చేసిన శ్యామలరావును తీసుకువెళ్లి ఎకాఎకిన టీటీడీ ఈవోగా కూటమి పదవి కట్టబెట్టింది. వాస్తవానికి వైకాపా హయాంలో ఉన్నత విద్యాశాఖ భ్రష్టుపట్టిపోయింది. హైకోర్టు నుంచి అక్షింతలు, కోర్టు ధిక్కరణలు ఎక్కువగా ఎదుర్కొన్న శాఖ ఉన్నత విద్యే. ఒక సందర్భంలో శ్యామలరావు తీరు వల్ల నేరగా హైకోర్టు అప్పటి ప్రభుత్వాన్నే ఆక్షేపించింది. అటువంటి శ్యామలరావును తీసుకువెళ్లి టీటీడీ ఈవోను చేశారంటే తిరుమలలో ఏదో జరగబోతుందని జగన్మోహన్‌రెడ్డికి అర్థమైవుండాలి. నెయ్యిలో వెజిటబుల్ ఫ్యాట్ మాత్రమే ఉందని చెప్పిన శ్యామలరావు మరుసటి రోజే యానిమల్ ఫ్యాట్ ఉందనే నివేదికను అందించడం కొసమెరుపు.

• ఎడిటోరియల్

# రాజకీయం కాదు.. భక్తుల్ని చూడాలి!

గత రెండు రోజులుగా రాష్ట్రంలో సరేసరి దేశంలో కూడా తిరుపతి లడ్డూపై చర్చ జరుగుతుండటం మనందరం చూస్తున్నాం. రాజకీయ పార్టీలు వారి పబ్బం గడుపుకోవడానికి తిరుపతి ప్రసాదం అపవిత్రమైనదని కూటమి పార్టీలతో సహా పీసీసీ అధ్యక్షురాలు షర్మిల కూడా విమర్శించడం ఒక కోణమైతే, కోట్లాది హిందూ భక్తుల మనోభావాలకు భంగం కలగకుండా ఇప్పటికైనా కల్తీపై సమగ్ర విచారణ జరిపి రాజకీయ ప్రయోజనాల కన్నా కనీసం కలియుగ దైవం వేంకటేశ్వరునికైనా నిజం చెప్పాల్సిన తరుణం ఆసన్నమైంది. జులై 17న నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ అథారిటీ వారి కాఫ్ ఇచ్చిన రిపోర్టులో నెయ్యి ప్రమాణాలకు అనుగుణంగా లేదని, వెజిటబుల్ ఫాట్, యానిమల్ ఫాట్ (పశువుల కొవ్వు) శాతం ఎక్కువగా ఉందని రిపోర్టు రావడంతో చంద్రబాబునాయుడు తన ప్రసంగంలో గత ప్రభుత్వం కనీసం టీటీడీ ప్రసాదంలో కూడా న్యాయంగా వ్యవహరించలేదని ఆరోపించడంతో ఒక్కసారి ఈ వార్త పతాకశీర్షికకు చేరుకుంది. దీనిపై అప్పటి టీటీడీ చైర్‌పర్సన్ వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకరరెడ్డిలు చంద్రబాబు కావాలనే రాజకీయం చేస్తున్నారని, తాము తమ కుటుంబ సభ్యులతో వేంకటేశ్వరుని పాదాల చెంత ప్రమాణం చేస్తామని, చంద్రబాబు ఈ ఛాలెంజ్‌కు సిద్ధమా అంటూ హైకోర్టు తలుపు తట్టారు. ఇక్కడ రాజకీయ ఆరోపణల కోణంలో ఈ సమస్యలను చూడటం భక్తుల మనోభావాలను పక్కదోవ పట్టించడమే. సాధారణంగా రాజకీయ పార్టీలు అమరావతి విషయంలో గాని, పోలవరం విషయంలో గాని, బుడమేరు వరదలకు సంబంధించి గాని ఏ స్థాయివరకైనా ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవచ్చు. కానీ ఇక్కడ భక్తులకు కావాల్సింది నిజం మాత్రమే. దానికి సంబంధించి విషయ పరిజ్ఞానం ఉన్న సైంటిస్టులతో గాని, జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించబడుతున్న ప్రయోగశాలలకు నెయ్యి శాంపిల్స్‌ను పంపి వెంటనే అవి వాస్తవమైతే సంబంధిత వ్యక్తులను బాధ్యులను చేసి తక్షణమే శిక్షిస్తూ భక్తుల మనోభావాలను కాపాడాల్సి ఉంది. జులై 17కు ముందు టీటీడీకి అవసరమయ్యే దాదాపు 5 లక్షల కేజీల దేశీయ ఆవునెయ్యి కర్ణాటకకు చెందిన నందిని కంపెనీ సరఫరా చేసేది. కర్ణాటకలో పాల ధర లీటరు రూ.2 నుంచి రూ.3 పెరగడంతో నెయ్యి ధర కూడా పెరిగింది. దీంతో పై సంస్థకు టెండర్ రద్దు చేసి తమిళనాడుకు చెందిన ఏఆర్ అనే సంస్థకు సరఫరా బాధ్యత అప్పగించిన సందర్భంలో జులై 17న ఐదు ట్యాంకుల లారీలు నాణ్యత ప్రమాణాలకు పంపగా, అవి ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడంతో తిరిగి పంపేశారు. దీనికి సంబంధించి ఏ స్టేషన్‌లో కేసు రిజిస్టర్ చేశారు? ఫిర్యాదుదారు టీటీడీయేనా? ఎందుకంటే వారికే హక్కుంది. ఎఫ్ఐఆర్ ఛార్జిషీట్ తదితర అన్ని అంశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందా? వాస్తవానికి తిరుపతి లడ్డూకు జియోట్యాగింగ్ పేటెంట్ హక్కులతో పాటు వైష్ణవానికి చెందిన బ్రాహ్మణులు మాత్రమే తయారుచేస్తారు. అంతటి ప్రాముఖ్యత గల లడ్డూ తయారీలో ఇంత నిర్లక్ష్యానికి కారణం ఎవరు. అధికారంలో ఉన్న ప్రభుత్వం భక్తుల మనోభావాల కోసం పని చేయాలే తప్ప తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఎంతమాత్రం ఇటువంటి సందర్భాలను వాడుకోకూడదని ఒకవైపు ప్రజల భావన. ప్రస్తుత డిప్యూటీ ముఖ్యమంత్రి తానే అధికారంలో ఉన్నారు కాబట్టి సమగ్ర విచారణ చేసి సమస్య కారకులను శిక్షించాలే తప్ప సనాతన సంఘం, కేంద్ర బీజేపీ జాతీయ అధ్యక్షుడు మొదలు తెలంగాణ నాయకుడు బండి సంజయ్ వరకు విమర్శలే చేస్తున్నారు తప్ప వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత వారి భుజస్కందాలపై ఉంది. ఉదాహరణకు అవినీతి జరిగితే ఏసీబీ, మరో కుట్రకోణం జరిగితే సీబీఐ లాంటి సంస్థలతో కాలయాపన చేయకుండా దర్యాప్తు జరిపించాలి. గతంలో అంతర్వేది రథం దహనం విషయంలో సీబీఐకి బాధ్యతలు అప్పజెప్పినా నేటికీ దానిపై ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడం వంటి వాటితో కాలయాపన చేయకుండా వెంటనే యావత్ ప్రపంచంలోని హిందువుల మనోభావాలను కాపాడాల్సిన కార్యాచరణ మాత్రమే అందరికీ ఆమోదయోగ్యమన్నది తెలుసుకొని ప్రవర్తిస్తారని ఆశిద్దాం. అసలు రూ.320కి కిలో నెయ్యి సరఫరా చేయడం సాధ్యమేనా? దేశంలో టాటా, అంబానీ గ్రూపుల నెట్‌వర్త్ ఎంతో, ఒక్క తిరుపతి వేంకటేశ్వరుడి ఆదాయం అంత. అటువంటిచోట నెయ్యి తక్కువకు సరఫరా చేసేవారికి టెండరు ఇవ్వడం ఏమిటి? నవనీతం నుంచి తీయాల్సిన నెయ్యి వెజిటబుల్, యానిమల్ ఫ్యాట్ నుంచి రావడమేమిటి? మార్కెట్‌లో స్వచ్ఛమైన నెయ్యి ఎంత ఉంటుందో హెరిటేజ్ సంస్థలు నడుపుతున్న చంద్రబాబుకు తెలియంది కాదు. రోజుకు కోట్లలో లడ్లు తయారుచేసే తిరుమలకు సొంతంగా నెయ్యిని ప్రొడ్యూస్ చేసే వ్యవస్థ, పరీక్షించే ల్యాబ్‌లు ఇంతవరకు లేకపోవడం ఎవరి తప్పిదం? ఇవన్నీ తప్పులే. రాజకీయాలను పక్కన పెట్టి భక్తుల కోణంలో ఏ ప్రభుత్వమైనా పరిశీలించాలి.

# హైకోర్టు జడ్జిలను కలిసిన కలెక్టర్

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం నుంచి వచ్చిన శ్రీకాకుళం జిల్లా పోర్ట్ పోలియో గౌరవ జడ్జిలు ఎస్.సుబ్బారెడ్డి, ఎం.రామకృష్ణారావు, యు.సత్యరావులను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జూనైద్ అహ్మద్ మౌలానాలు శనివారం గౌరవ పూర్వకంగా కలుసుకున్నారు. అరసవిల్లి రోడ్డులోని సన్‌రైజ్ హోటల్‌లో వారికి స్వాగతం పలికి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.



# సంక్షోభం నుంచి సంక్షేమం వైపు

**- తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు స్వాతిశంకర్**



(సత్యంన్యూస్, శ్రీకాకుళం రూరల్)


రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపిస్తున్న తెలుగుదేశం మంచి ప్రభుత్వమని టీడీపీ తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ అన్నారు. కిష్టప్పపేటలో శనివారం ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతిశంకర్ మాట్లాడుతూ 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకువెళుతున్నారని పేర్కొన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం' అని ప్రజలతో అనిపించుకుంటోందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు తెలియజేసే కరపత్రాల పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. అందులో భాగంగా మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం రూ.5తోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తూ, పింఛన్లు ఒకేసారి రూ.వెయ్యి పెంచి రూ.4 వేలు ఇస్తున్నామని తెలిపారు. ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని, రూ.1674.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను కూటమి ప్రభుత్వం ఆదుకుందన్నారు. కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు అభినందనల వెల్లువ

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

శ్రీకాకుళం అర్బన్ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, గ్రిగ్స్ ఆటల పోటీలు ఈ నెల 19, 20 తేదీల్లో పీఎస్ఎన్ మున్సిపల్ హైస్కూల్ శ్రీకాకుళం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో నియోజకవర్గ స్థాయికి ఎంపికైన ఎ.హేమశ్రీ (8వతరగతి) బ్యాడ్మింటన్, ఎల్.రమాదేవి (8తరగతి) ఖోఖో, వి.భార్గవ కృష్ణ (9వ తరగతి) ఖోఖో, టి.లోకేష్ (10వ తరగతి) వాలీబాల్, రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన ఎ.దినేష్ (10వ తరగతి), ఎ.యోగి (9వ తరగతి)లను అభినందించారు. విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు పైడి భాగ్యలక్ష్మిలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలివాడ భాస్కరరావు, సదాశివుని శంకరరావు, ఎ.చిన్నవాడు, కె.వి.రమణ, పి.రమణ కుమారి, టి.శ్రీపూర్ణిమ, కె.చంద్రకళ, బి.వెంకటలక్ష్మి, ఈ.గౌరీ, సిహెచ్ విజయశ్రీ, విద్యార్థులు అభినందనలు తెలిపారు.







బ్రిటీష్ వారి బాని సంకెళ్ల నుంచి విముక్తి చేయడానికి విల్లు ఎక్కుపెట్టి పోరాడిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జీవిత కథను ఎన్ని సార్లు పుస్తకాల్లో చదివినా... వెండితెరపై చూసినా.... కొత్తగానే వుంటుంది. ఆ పాత్ర నుంచి ఎంతో కొంత నేర్చుకుంటారు. అలాంటి పాత్రను మరోసారి రంగస్థల నటుడు, చిత్ర నిర్మాత ఆర్.వి.వి.సత్యనారాయణ తానే సినిమాని నిర్మించి టైటిల్ పాత్రలో నటించారు. మన్యం ధీరుడు పేరుతో తెరకెక్కిన ఈ చిత్రాన్ని ఆర్.వి.వి.మూవీస్ పతాకంపై ఆర్.పార్వతిదేవి సమర్పణలో తెరకెక్కించారు. నరేష్ డెక్కల ఈ చిత్రానికి డైరెక్షన్ చేసారు. ఈ సినిమా ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ఈ మన్యం ధీరుడు ప్రేక్షకులను ఏమాత్రము ఆకట్టుకుందో చూద్దాం.

**కథ విషయానికొస్తే..**

మన్యం వీరుడు అంటే ఈ కాలం వారికి అందరికీ తెలిసిందే. బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పొరాడిన అల్లూరి సీతారామరాజు వారి తుపాకీ ఎదరొడ్డి వారి తుపాకీ గుళ్ల బల్లై నేల కొరిగారు. అలాంటి పవర్ ఫుల్ పాత్రలో రంగస్థల నటుడు, చిత్ర నిర్మాత ఆర్.వి.వి.సత్యనారాయణ పోషించారు. సహజసిద్ధంగా లభించిన భూమిని దుక్కి దున్ని చేసుకుంటున్న మన్యం ప్రజలపై పన్నులు వేసి... బలవంతంగా వసూళ్లను చేయడం అల్లూరి సీతారామరాజు వ్యతిరేకిస్తారు. అందుకు ప్రతిగా బ్రిటీష్ వారు ఎలా స్పందించారు? సీతారామరాజు వారిని ఏ విధంగా ముప్పుతిప్పలు పెట్టి... ప్రజల తరఫున పోరాడాడు? స్వాతంత్రం కోసం మన్యం ప్రజలను ఎలా మేలుకొల్పాడు? గూడేల్లో వున్న పేద ప్రజల్లో వున్న మద్యం సేవించడం తదితర అలవాట్లను ఎలా మాన్పించి వారిని కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండేలా చేశారు? లాంటి విషయాలన్నీ తెలుసుకోవాలంటే ఈ సినిమా చూడాల్సిందే.

# మెప్పించే ఓ విప్లవ వీరుడి కథ!

**నటీనటులు:**

రంగస్థల నటుడు, చిత్ర నిర్మాత ఆర్.వి.వి.సత్యనారాయణ టైటిల్ పాత్రలో బాగా ఒదిగిపోయారు. ఆహార్యం, డైలాగ్ డెలివరి, డిక్షన్ బాగున్నాయి. అలాగే ఈ సినిమాకోసం ప్రత్యేకంగా గుర్రపుస్వారీ, కత్తియుద్ధం కూడా విల్లు విద్యలు నేర్చుకుని నటించడం రియల్ స్టిక్ గా వుంది. ఓ యథార్థకథను ప్రజల ముందుంచే ప్రయత్నం చేయడం అభినందనీయం. అలాగే బ్రిటీష్ వారిని ఎదిరించే మల్లుదొర పాత్రలో జీవీ త్రినాథ్ కూడా చివరి దాకా బాగా నటించారు. అతన్ని విడిపించడానికి సీతారామరాజు చేసే ప్రయత్నం... బ్రిటీష్ వారికి, సీతారామరాజుకు మధ్య జరిగే భీకర సన్నిశాల్లో మల్లుదొర పాత్ర కూడా ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. జబర్దస్థ్ అప్పారావు, సత్తి పండు పాత్రలు కాసేపు ఉన్నా... నవ్విస్తాయి. కలెక్టర్ రూథర్ ఫర్డ్ పాత్రలో ఉమేద్ కుమార్ పాత్ర కూడా ఆకట్టుకుంటుంది. మిగతా పాత్రలన్నీ తమ తమ పాత్రల పరిధిమేరకు నటించారు.

స్వాతంత్రోద్యమంలో విప్లవ వీరుల కథలను నేటి యువతకూ తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. టెక్నాలజీ యుగంలో కొట్టుకుపోతున్న యువతకు ఇలాంటి స్వాతంత్రోద్యమకారుల గురించి ఎప్పటికప్పుడు చెబుతూ... భావి తరాల వారికి చరిత్ర మరిచిపోకుండా చేయడం మనవంతు. గతంలో అల్లూరి సీతారామరాజు జీవిత కథను బేస్ చేసుకుని చాలా సినిమాలు వచ్చాయి. బాక్సాఫీస్ వద్ద హిట్ అయ్యాయి. ఎన్నో అవార్డులు పొందాయి. అలాంటి మన్యం వీరుడి కథను మరోసారి వెండితెరపై ఆవిష్కరించారు. ఇందులో ముఖ్యమైన ఘట్టం మన్యం ప్రాంతంలోని చింతపల్లి, రాజవొమ్మంగి తదితర పోలీస్ స్టేషన్లపై దాడి చేసి ఆయుధాలను అపహరించడం... వాటితో బ్రిటీష్ వారిపై పోరాటం చేయడంలాంటి సన్నివేశాలని ఆడియన్స్‌కు గూస్‌బమ్స్ తెప్పిస్తాయి.

అలాగే మన్యం కలెక్టర్ రూథర్ ఫర్డ్ పాత్రను ఎదిరించడం... బ్రిటీష్ వారి మీద పోరాటం చేసే సీన్స్ మాస్ ని అలరిస్తాయి. అందుకు తగ్గట్టుగా రాసుకున్న మాటలు కూడా మెప్పిస్తాయి. నటుడు రంగస్థలం నుంచి రావడం వల్ల డైలాగ్ డెలివరీ కూడా స్పష్టంగా వుంది. వీటికి ఆడియన్స్ బాగా కనెక్ట్ అవుతారు. ఫస్ట్ హాఫ్ కొంత స్లోగా వున్నా... సెకెండాఫ్ లో యాక్షన్ సీక్వెన్స్ ఎక్కువగా వుండటం వల్ల సినిమా పరుగులు పెడుతుంది. దాంతో ఆడియన్స్ ఎక్కడా బోరింగ్‌గా ఫీల్ అవ్వరు. జబర్దస్థ్ అప్పారావుతో కాసేపు నవ్వించే ప్రయత్నం చేసినా... ఓ యువజంట ప్రేమాయణం గురించి కథకు అవసరం లేకున్నా చొప్పించినా... అవి కూడా సరదాగానే ఉంటాయి. మద్యపానం సేవించడం సమాజానికి, కుటుంబానికి మంచిది కాదని చెప్పే ప్రయత్నం బాగుంది. అలాగే స్వాతంత్రం భారతదేశానికి ఎంత అవసరమో... బ్రిటీష్ ప్రభుత్వంలో పనిచేసే భారతీయులకు చెప్పడం, వారిని కూడా వారికి వ్యతిరేకంగా పోరాడేలా చేయడం, మన భూమిని మనం దుక్కి దున్నితే... వాళ్లకు పన్ను ఎందుకు కట్టాలి? మన పంటలను వాళ్లకు ఎందుకు ధారాదత్తం చేయాలి అనే అనేక అంశాలను ఇందులో చూపించారు. ఇలాంటి వన్నీ యువతకు బాగా మెసేజ్ ఇచ్చేలా వున్నాయి. ఓవరాల్ గా ఈ మన్యం ధీరుడు పేరుతో మన ముందుకు వచ్చిన ఈ సినిమా... బ్రిటీష్ వారిపై పోరాడిన ఓ విప్లవ వీరుడి కథగా మెప్పిస్తుంది.

– జీ న్యూస్.ఇండియా సౌజన్యంతో...



ఈ చిత్రంలో ప్రధానంగా మెచ్చుకోవాల్సింది విలేజ్ సెట్టింగ్. మన్యంలో గూడెం ఎలా వుంటుందో చాలా నాచురల్ గా వేశారు. అర్ట్ వర్క్ రిచ్ గా వుంది. సినిమాటోగ్రఫీ చాలా నాచురల్ గా వుంది. మన్యం అందాలు, గూడెం ప్రాంతాలను బాగా చూపించారు. అరుకు, పాడేరు, హిమాచల్ ప్రదేశ్, కాశ్మీర్ ప్రదేశాలలో చిత్ర నిర్మాణం పూర్తి చేసుకుంది. ఆ ప్రాంతాలను కూడా బాగా అందంగా కెమెరాలో బందించారు. అల్లురి సీతారామరాజు ఎలివేష్ షాట్స్ బాగున్నాయి. పాటల పిక్చరైజేషన్ మరింత పవర్ ఫుల్ గా వుండాల్సింది. నేపథ్య సంగీతం పర్వాలేదు. ఎడిటింగ్ గ్రిప్పింగ్ గా వుంది. బోర్ కొట్టించే సన్నివేశాలన్నింటినీ ట్రిమ్ చేసి... చాలా పకడ్బంధీగా సినిమాని ఎడిటింగ్ చేశారు. దాంతో సినిమా చాలా ఫాస్ట్ గా అయిపోయిన ఫీలింగ్ కలుగుతుంది. రెండు గంటలలోపే నిడివి వుండటం ఈ సినిమాకి ప్రధాన బలం. డైరెక్టర్ కథను బాగానే డీల్ చేశారు. ఓ విప్లవ వీరుడి కథకు కావాల్సిన యాక్షన్ సీన్స్, సంభాషణలన్నీ చాలా పవర్ ఫుల్ గా వున్నాయి. హీరో మరింత బలిష్టంగా వుంటే... సీతారామరాజు పాత్ర మరింత బాగా పండేది. నిర్మాణ విలువలు రిచ్ గా వున్నాయి. ఖర్చుకు వెనుకాడకుండా సినిమాని తెరకెక్కించారు.

## తెరవే ఆధ్వర్యంలో గురజాడ జయంతి

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

నవయుగ కవి వైతాళికునిగా పేరుగాంచిన ప్రముఖ రచయిత, సంఘసంస్కర్త గురజాడ అప్పారావు జయంతి కార్యక్రమాన్ని తెలుగు రచయితల వేదిక ఆధ్వర్యంలో ఘనంగా శాంతినగర్ కాలనీలోని స్మృతి వనంలో నిర్వహించారు. తెరవే అధ్యక్షులు ఉత్తరావల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆర్.వి.రమణమూర్తి, సభ్యులు గురజాడ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గురజాడ కవితాశైలి, రచనలు, కన్యాశుల్కం నాటకంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. కార్యక్రమంలో తెలుగు రచయితల వేదిక సభ్యులు డాక్టర్ కోమలరావు, పూడి జనార్దన్‌రావు, కిమ్మి సంతోష్ కుమార్, ఐఎన్‌డి ప్రసాద్, భోగెల ఉమామహేశ్వరరావు, చోడవరం ఈశ్వరరావు, ఇద్ది పాపయ్య, వావిలపల్లి రాజారావు, తంగి ఎర్రమ్మ, పర్వతరావు, నిక్కు హరిసత్యనారాయణ, నిక్కు అప్పన్న, బి.జగన్నాథరావు, పైడి హరినాధరావు పాల్గొన్నారు.



## ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో స్వచ్ఛతా హి సేవ

(సత్యంన్యూస్, ఎచ్చెర్ల)

జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం శ్రీకాకుళం ప్రాంగణంలో కోఆర్డినేటర్ డాక్టర్ పెద్దింటి ముకుందరావు సమక్షంలో స్వచ్ఛ తా హీ సేవా కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సుమారు వంద మంది వాలంటీర్లు క్యాంపస్‌లోని తరగతి గదుల చుట్టూ ప్లాస్టిక్ కవర్లు, పేపర్లు, మొక్కల చుట్టూ శుభ్రం చేశారు. డైరెక్టర్ బాలాజీ, పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ మోహన్‌కృష్ణ చౌదరి, వెల్ఫేర్ డీన్ గేదెల రవి మాట్లాడుతూ పచ్చదనం - పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, నీటి వినియోగం, స్వచ్ఛ సేవా కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు కృషి జరగాలన్నారు. క్యాంపస్‌లో మెయిన్ గేటు దగ్గర నుంచి బాల బాలికల వసతి గృహాలు వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జి.ఈశ్వరరావు, డాక్టర్ బి.శ్రీధర్, డాక్టర్ వి.సింహాచలం, వాలంటీర్లు పాల్గొన్నారు.




## హైకోర్టు జడ్జిని కలిసిన న్యాయవాదులు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

శ్రీకాకుళం జిల్లా పరిపాలనా న్యాయాధికారి, హైకోర్టు న్యాయమూర్తి ఎస్.సుబ్బారెడ్డిని బార్ అసోసియేషన్ న్యాయవాదులు శనివారం శ్రీకాకుళంలో కలిశారు. ఈ సందర్భంగా వారు న్యాయవాదులకు వృత్తి నైపుణ్యం కోసం కార్యశాలలు నిర్వహించాలని కోరారు. న్యాయాధికారిని కలిసిన వారిలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కిల్లారి ఈశ్వరరావు, కార్యదర్శి వై.ప్రసన్నకుమార్, ఉపాధ్యక్షులు, ఎం.అన్నంనాయుడు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, శిస్టు రమేష్, ఎన్ని సూర్యారావు, ఆంధ్రప్రదేశ్ బీసీ న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆగూరు ఉమామహేశ్వరరావు, చౌదరి లక్ష్మణరావు, సీనియర్ న్యాయవాదులు తర్లాడ రాధా కృష్ణ, పీవీ రమణ దయాల్, వై.మురళీమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## వైద్య విద్య ప్రైవేటీకరణ చర్యలను విరమించుకోవాలి

(సత్యంన్యూస్, టెక్కలి)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్ర పన్నుతుందని, వెంటనే ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం టెక్కలిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి కొత్తగా 17 మెడికల్ కాలేజీలు మంజూరైతే, దానిలో ఐదు మెడికల్ కాలేజీలు 2023లో ప్రారంభమయ్యాయని, మరో ఐదు కళాశాలలు ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభం కావలసి ఉందని, కానీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్‌ఎంసి) పులివెందుల మెడికల్ కళాశాలకు 50 సీట్లు మంజూరు చేస్తామంటే వసతులు కల్పించలేమని ఎన్‌ఎంసికి ప్రభుత్వం లేఖ రాయడం సరైన నిర్ణయం కాదన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల రాష్ట్రానికి రావలసిన 700 మెడికల్ సీట్లు కోల్పోయిన పరిస్థితి వచ్చిందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అన్ని మెడికల్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వమే తక్షణం మెడికల్ కళాశాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్‌కుమార్, జిల్లా నాయకులు ఆర్.మహేష్, ధర్మారావు డిమాండ్ చేశారు.



## శాంతియుతమే సన్మార్గంలో నడిపిస్తుంది



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

శాంతియుతమే మనందరిని సన్మార్గంలో నడిపిస్తుందని లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షులు డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ అన్నారు. స్థానిక ఎల్ఐసి కార్యాలయం పక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ శాంతి దినోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. కాకినాడ ఆదిత్య, లయన్స్ క్లబ్ సెంట్రల్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ.ప్రసాదరావు మాట్లాడుతూ శాంతిహిత కోసం చేస్తున్న ర్యాలీలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. లైన్స్ అధ్యక్షులు డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే శాంతియుతంగా మెలగటం నేర్చుకోవాలన్నారు. జోన్ చైర్మన్ పొన్నాడ రవి, సెక్రటరీ డాక్టర్ సింధూర మాట్లాడుతూ సేవాభావానికి మించిన ఆలోచన లేదని, శాంతిమంత్రాన్ని పాటిస్తే విజయం తథ్యమన్నారు. కళాశాల డైరెక్టర్ బి.శ్రీనివాస చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె.శివశంకర్ మాట్లాడుతూ శాంతియుతమే విజయానికి సోపానమని, ప్రపంచ దేశాలు మన దేశం వైపు చూస్తున్నారని, దానికి ముఖ్య కారణం శాంతియుతమేనన్నారు. అనంతరం కళాశాల ప్రాంగణం నుంచి మిల్ జంక్షన్ వద్ద గల బాబు జగ్జీవన్ రాం విగ్రహ కూడలి వరకు శాంతిహిత ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ డిసి బి.దేవభూషణ్, ట్రెజరర్ జె.భారతి, టెక్కం రాంగోపాల్, మార్కెటింగ్ చైర్‌పర్సన్ ఉర్లం శివతేజ, శిల్లా మణి, సభ్యులు పొడుగు చరణ్, కాకినాడ ఆదిత్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.వేణు, ఎన్‌ఎస్‌ఎస్ పీవో ఎం.శ్రీనివాసరావు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘం సేవలు స్ఫూర్తిదాయకం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఉపాధ్యాయ సంఘం సేవలు స్ఫూర్తిదాయకమని వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభినందించారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం రాజపురం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు 1998 డీఎస్సీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల సభ్యులు కలిసి విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.38 లక్షలు, రూ.11,500 ఒకరోజు వేతనాన్ని సేకరించిన విరాళాన్ని ప్రకటించారు. అందుకు సంబంధించిన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి సహాయాన్ని అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు కామేశ్వరరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## స్మార్ట్ మీటర్ వెనక్కు పంపండి

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)



జిల్లాకు వచ్చిన స్మార్ట్ మీటర్‌ను వెనక్కు పంపించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించిన టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు పెడుతున్నారని ఆయన ప్రశ్నించారు. శ్రీకాకుళం జిల్లాకు ఆదానీ గ్రూపు 6వేల స్మార్ట్ మీటర్లు వచ్చాయని, వాటిని ముందుగా ప్రభుత్వ కార్యాలయాలకు బిగిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం స్మార్ మీటర్‌ను వెనక్కు పంపించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ఆదేశాలకు లొంగి రాష్ట్రంలోని నివాస గృహాలకు విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు వ్యవసాయ పంపుసెట్లకు పెట్టాలని గత వైకాపా ప్రభుత్వం నిర్ణయించిందని, అదానీ, షిరిడిసాయి తదితర కంపెనీలకు కాంట్రాక్టులను కట్టబెట్టిందని, ఇందులో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుందని ఆరోపించారు. విజయవాడ, శ్రీకాకుళంతో సహా పలు ప్రాంతాల్లో అదానీ సంస్థకు చెందిన మీటర్లను తెచ్చి విద్యుత్ కార్యాలయాల్లో భద్రపరుస్తున్నారని, వ్యవసాయ పంపుసెట్లకు, ప్రభుత్వ కార్యాలయాలలోను మీటర్లు బిగిస్తున్నారని, తదుపరి నివాస గృహాలకు మీటర్లు బిగించే ప్రక్రియకు సిద్ధమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# ఆటోమొబైల్ రంగానికీ, అమృతాంజన్‌కూ ముడివేసి.. చురకలు



నొప్పింపిక తానొవ్వక చురకలంటించడంలో సునిశితమైన పదాలతో ప్రసంగాన్ని ఆకట్టుకునేలా చేయడంలో చర్చకు పెట్టడంలో గడ్కరీ దిట్ట అనేది ఆయన యూట్యూబ్‌ను ఫాలో అయ్యేవారందరికీ తెలిసిందే! అయితే, కొసమెరుపేంటంటే.. ఆ సభ తర్వాత గడ్కరీ ఓ కొత్త చర్చకైతే తెరలేపాడు. కార్లతో పాటు ఓ అమృతాంజన్ బాటిల్‌ను కూడా మీ పూర్ డిజైన్ నేపథ్యంలో కస్టమర్స్‌కు ఇవ్వాలన్న సలహాతో.. గడ్కరీ అంతమాటన్న ఆ కార్ల ప్రధాన తయారీదారెవ్వరై ఉంటారన్న ప్రశ్నను మిగిలిన ఆటోమొబైల్ ఇండస్ట్రియలిస్టుల ముందుంచాడు.

ఓ పబ్లిక్ ఈవెంట్‌లో తన మనసులో మాట బయట పెట్టడంతో పాటు.. కార్ల తయారీదారులపై చురకలంటించారు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ. ఆయన ఆ మంత్రిత్వ బాధ్యతలు చేపట్టాక హైవేలపై సీరియస్‌గా ఫోకస్ చేశారు. ఇవాళ తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌ల్లో హైవేల రూపకల్పనలో కూడా ఆయన చొరవ చెప్పుకోవాల్సిందే. నాటి వాజ్‌పాయ్ హయాంలో స్వర్ణ చతుర్భుజిని తలపించే విధంగా ఇప్పుడు కొన్నిచోట్ల హైవేస్‌ను విదేశాలను మరిపించేలా తీర్చిదిద్దారు. అయితే, ఆయనకున్న కంప్లయింట్లన్నీ రోడ్ల కన్నా కూడా భారతీయ రోడ్లకనుగుణంగా కార్లు డిజైన్ చేయకపోవడమే. అందుకే రెండు రోజుల క్రితం ఓ సభలో ఆయన తన మనసులో మాటల్ని బయటపెట్టారు. తాను భారత్‌కే చెందిన ఓ ప్రధాన కార్ల తయారీ కంపెనీ ఓనర్‌కు ఓ సలహా ఇచ్చారట. అదేంటంటే.. మీ కారుతో పాటు అమృతాంజన్ బామ్ కూడా ఇవ్వండని. అయితే, ఆ కార్ల తయారీదారైన ఆ యజమాని పేరు మాత్రం ఆయన చెప్పడానికి ఇష్టపడలేదు.

అది ఆ ఒక్క ప్రధాన తయారీదారుకే కాదు.. అందరికీ వర్తించే చురక. అవునూ.. తాను అగ్రశ్రేణి వాహన తయారీదారులెందరినో తిట్టానని ఆయన బాహటంగానే కుండబద్దలుకొట్టారు. వాహనాల ఖర్చును తగ్గించి అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే యోచనొక్కటే సరిపోదని, నాణ్యత కూడా ముఖ్యమని వారికి చెప్పినట్టు ఆ సభ సాక్షిగా కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి హోదాలో భారత్‌లో కార్ల తీరుపై ఆయన సెటైర్స్ వేశారు.

అదే సమయంలో భారతీయ ఆటోమొబైల్ రంగం సాధించిన గణనీయమైన అభివృద్ధిని కూడా ఆయన కొనియాడారు. విదేశీ కంపెనీల మార్కెట్ వాటాను తగ్గించి భారతీయ కంపెనీల వాటాను ఐదు నుంచి ఏడు శాతం పెంచినందుకు ఆయా ఉత్పత్తిదారులను ఆయన ప్రశంసించారు. అలా ప్రశంసిస్తూనే.. ఉత్పత్తిదారులు కేవలం మార్కెట్ లాభాల కోసం పెద్దఎత్తున ఉత్పత్తి కోసం కొత్త కొత్త డిజైన్స్ కోసం మాత్రమే కాకుండా భారతీయ రోడ్లు వాటికనుగుణమైన తయారీ విధానాలు, నాణ్యతపై దృష్టి సారించాలంటూ ఒకింత వ్యంగ్యాన్నీ జోడించారు. రానున్న ఐదేళ్లల్లో భారత్ ఆటోమొబైల్ రంగాన్ని ప్రపంచంలోనే నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లాన్నది తమ యోచన అన్నారు. అందుకు ఆటోమొబైల్ కంపెనీల సహకారం అవసరమని, అందుకు నాణ్యత, పర్యావరణ పరిరక్షణ వంటివాటిని దృష్టిలో పెట్టుకోవాలన్నది గడ్కరీ ప్రశంసలోని ఓ చురకలాంటి సూచన.

నొప్పింపిక తానొవ్వక చురకలంటించడంలో సునిశితమైన పదాలతో ప్రసంగాన్ని ఆకట్టుకునేలా చేయడంలో చర్చకు పెట్టడంలో గడ్కరీ దిట్ట అనేది ఆయన యూట్యూబ్‌ను ఫాలో అయ్యేవారందరికీ తెలిసిందే! అయితే, కొసమెరుపేంటంటే.. ఆ సభ తర్వాత గడ్కరీ ఓ కొత్త చర్చకైతే తెరలేపాడు. కార్లతో పాటు ఓ అమృతాంజన్ బాటిల్‌ను కూడా మీ పూర్ డిజైన్ నేపథ్యంలో కస్టమర్స్‌కు ఇవ్వాలన్న సలహాతో.. గడ్కరీ అంతమాటన్న ఆ కార్ల ప్రధాన తయారీదారెవ్వరై ఉంటారన్న ప్రశ్నను మిగిలిన ఆటోమొబైల్ ఇండస్ట్రియలిస్టుల ముందుంచాడు. తనకు, తాను ఎవరైనేతే అన్నారో వారికి మాత్రమే తెలిసినదాన్ని విప్పీ విప్పనట్టుగా రివీల్ చేసి ఎవరై ఉంటారబ్బా అని మిగిలిన పారిశ్రామికవేత్తలంతా తలలు పట్టుకుని, వారంతా ఇప్పుడు అమృతాంజన్ ఆశ్రయించేలా చేశాడు.

\- రమణ కొంటికర్ల

## ఆర్ట్స్ కళాశాలలో గురజాడ జయంతి



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

గురజాడ వెంకట అప్పారావు జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) తెలుగు విభాగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. గురజాడ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ పి.సురేఖ పూలమాల వేయగా, మిగతా అధ్యాపకులందరూ అప్పారావు చిత్రపటానికి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కన్యాశుల్కం నాటకం జీవితమంత గొప్పదని, గురజాడ అప్పారావు సంఘాన్ని సంస్కరించడానికి ప్రయత్నించారని తెలిపారు. తెలుగు విభాగాధిపతి పి.నారాయణరావు మాట్లాడుతూ అప్పారావు ఎన్నో సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి గేయాన్ని ఆయుధంగా ఎంచుకున్నారని తెలిపారు. కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ఎంవీ సత్యనారాయణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఆర్.హరితలు మాట్లాడుతూ ఆధునిక యుగంలో కూడా ఆయన్ని స్మరించుకుంటున్నామంటే ఆయన రచనలు సంఘాన్ని ఏ రకంగా ప్రభావితం చేసాయో అర్థం చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు పీవీ రమణ, ఢిల్లీశ్వరరావు, వివిధ విభాగాధిపతులు రామారావు, పాత్రో, జీఎన్‌వీ చలమయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.
























# ఆ నెయ్యి కావాలంటే.. నిబంధనలు వర్తిస్తాయి!

(మొదటిపేజీ తరువాయి)

ఫ్యాట్ ఉందన్న ప్రకటన హిందువులను కుదిపేస్తోంది. అసలు ఈ నెయ్యి కథా కమామీషు ఏంటనే దానిపై 'సత్యం' అందిస్తున్న ప్రత్యేక కథనమిది.

**మన నెయ్యి ఎంత స్వచ్ఛం..**

మనం ఇంట్లో చేసుకునే సత్యనారాయణ స్వామి వ్రతాలకు, పూజలకు, దీపారాధనకు వాడుతున్న నెయ్యి స్వచ్ఛమైనదని, ఎందుకంటే అది బ్రాండెడ్ అనే అపోహాలో మనం ఉన్నాం. ఇంటిలో తయారుచేసుకునే నెయ్యి అయితే మరింత శ్రేష్ఠమనే భావన కూడా మనకు ఉంది. కానీ ఇవన్నీ జంతువైన ఆవు లేదా గేదె నుంచి వస్తున్న పాలతో తయారైనవి కాబట్టి ఫ్యాట్ ఉండటం సాధారణమని గుర్తించాలి. మన నగరంలో అయితే మురపాక ఆవునెయ్యి అంటూ ఫేమస్. కార్తీక మాసం ఇక్కడ స్టీల్ క్యారియర్లతో క్యూ కట్టడం పాత జనరేషన్‌కు తెలుసు. ఇది కాకుండా పాడి ఉన్నచోట కూడా నెయ్యి దొరుకుతుంది. దీనికి కూడా డిమాండ్ ఉంది. ప్రస్తుతం ప్యూర్ ఘీ స్వీట్స్ అని మనం లొట్టలేసుకుని తింటున్న నెయ్యి ఎంత స్వచ్ఛమో తెలుసుకోవాలంటే ఈ కథనం చదవాల్సిందే.

నెయ్యి.. తిరుమల లడ్డూ.. టీటీడీ.. చంద్రబాబు.. వైఎస్ జగన్.. ఈ ఐదు పదాలే కొద్ది గంటలుగా దేశంలో ఎక్కువగా ట్రెండ్ అవుతున్నాయి. పత్రికలు కూడా ఈ టీటీడీ నెయ్యి వివాదంపైనే వార్తల కోసం ఏకంగా పేజీలనే కేటాయించాయి. విమర్శలు, వివరణలతో ఏ చానెల్ చూసినా నెయ్యిపైనే డిబేట్‌లు నడిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో అమ్ముడయ్యే ఓ నెయ్యి హాట్ టాపిక్‌గా మారింది. అదే ఎమరాల్డ్ మిఠాయి షాపు విక్రయించే 'స్వచ్ఛమైన ఆవునెయ్యి'. ఇక్కడ ఈ నెయ్యిని ప్రమోట్ చేసే ఉద్దేశంతో ఈ కథనం ఇవ్వడంలేదు. అసలు స్వచ్ఛమైన నెయ్యి అని, దాన్ని తయారుచేసే విధానం ఇది అని తెలియజెప్పడమే ఈ కథనం సారాంశం. ఎందుకంటే.. ఈ నెయ్యి తయారీదారుడే టీటీడీలో స్వామి వారికి సేంద్రీయ ప్రసాదాన్ని ఇస్తున్నారు. అలాగే తిరుపతి వెంకన్నకు శ్రీకృష్ణ దేవరాయల కాలం నాటి బియ్యంతో నైవేధ్యం అందిస్తున్నారు. అందుకే ఆయన తయారు చేసిన నెయ్యిని ప్రస్తావిస్తున్నాం. అలాని ఆయన వ్యాపారాల మీద, నెయ్యి మీద ఆరోపణలు లేవని కాదు. కానీ నెయ్యి ఎలా ఉండాలో చెప్పడమే ఈ కథనం ఉద్దేశం.

**ఏమిటి ఈ ఎమరాల్డ్ నెయ్యి..**

ఎమరాల్డ్.. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటు సేంద్రియ ఉత్పత్తులు.. అటు మిఠాయిలు విక్రయించే ఓ వ్యాపార సంస్థ. అక్కడే ఆవుపాలు, నెయ్యిని కూడా విక్రయిస్తారు.







ఆవుపాలను పరిమితమైన వేళల్లో ఎన్ని కావాలంటే అన్ని అమ్ముతారు. కానీ నెయ్యి విషయానికొస్తే బోలెడు ఆంక్షలు. వాటికి అంగీకరిస్తేనే విక్రయిస్తారు. ఎంత పెద్ద రికమండేషన్‌ను కూడా పట్టించుకోరు ఆ అమ్మకందారులు.

మనిషికి 100 గ్రాములు మాత్రమే విక్రయిస్తారు. ముందుగా గాజు లేదా స్టీల్ పాత్రను మీ ఫోన్ నెంబర్ లేబుల్‌ను అతికించి షాపు వారికి అందజేయాలి. అందజేసిన 10 నుంచి 20 రోజుల్లో మీకే ఫోన్ చేసి నెయ్యి తీసుకెళ్లమని నిర్వాహకులే సమాచారమిస్తారు. చిన్నపిల్లలు, గర్భిణులు, ఆయుర్వేదిక్ మందులు వాడకంలో నెయ్యి అవసరమైన వారికి మాత్రం కొంచెం ఎక్కువ ఇచ్చేందుకు వెసులుబాటు ఉంది.

**తయారీ ఇలా..**

30 నుంచి 40 లీటర్ల పాలతో ఒక కిలో నెయ్యి తయారవుతుందని తయారీదారులు చెబుతున్నారు. ఎమరాల్డ్‌లో తయారుచేసే నెయ్యి ప్రాతఃకాల వేళ తయారు చేస్తారు. సంప్రదాయ విధానంలో అంటే మన పూర్వీకులు ఇళ్లలో తయారు చేసేలా పాలను మరిగించి పెరుగు తోడు వేసి ఇరిడి కర్రతో తయారుచేసిన కవ్వంతో వెన్నతీసి.. మరిగించి నెయ్యిని తయారు చేస్తామని, అలాగైతేనే సంపూర్ణ పోషకాలు ఉంటాయనేది తయారుదారుల మాట.

**కిలో ధర రూ.4200పై మాటే..**

ఇన్ని ఆంక్షలు.. నిబంధనలు ఉన్న ఎమరాల్డ్ నెయ్యి ధర ఎంతో తెలుసా.. కిలో అక్షరాలా రూ.4,200 మాత్రమే. ఎందుకంటే వాళ్ల స్టోర్‌లో ప్రతిరోజూ ఉదయం విక్రయించే దేశీ ఆవు పాల ధర లీటర్ రూ.120. ఒక కిలో నెయ్యి తయారీకి అవసరమయ్యే పాలు 30 లీటర్లు.

**రూ.320కి దేశీ ఆవునెయ్యి సాధ్యమా..**

తిరుమల వెంకన్న లడ్డూలో వినియోగించే నెయ్యిపై వివాదం చెలరేగిన నేపథ్యంలో నెయ్యి స్వచ్ఛత కోసం మాట్లాడుకుంటే టీటీడీ వినియోగిస్తున్న నెయ్యి ఖరీదు రూ.320. అదీ దేశీఆవు నెయ్యి అని చెబుతున్నారు. మరి సంప్రదాయ విధానంలో తయారుచేసిన ఎమరాల్డ్‌లాంటి నెయ్యిని నికార్సుగా వినియోగించి వెంకన్న లడ్డూలను తయారు చేయాలంటే ఒక్కో లడ్డూ ధరా వేలల్లో ఏడు కొండలు ఎక్కి కూర్చుంటుంది. టాటా కంపెనీలు, అదానీ గ్రూప్‌ల నెట్‌వర్త్ కంటే కొన్ని కోట్లు ఎక్కువగా ఉన్న తిరుపతి వెంకన్న ఆదాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా చౌకగా ఆవునెయ్యిని ఇచ్చే సంస్థలకోసం టెండర్ విధానాన్ని ప్రవేశపెట్టడంలోనే మొదటి లోపం ఉంది. టీటీడీ నేతృత్వంలో గోశాలలు ఉన్నాయి. వీటిని దేశవ్యాప్తంగా సక్రమంగా నిర్వహించి ఎక్కడికక్కడ నెయ్యి తయారీ కేంద్రాలను నిర్వహించుకుని ఉంటే ఈ సమస్య ఉండేది కాదు. తిరుమల తిరుపతిని ప్రభుత్వం ఆదాయ వనరుగా చూడటం వల్లే ఒక రోడ్డు వేయడానికి, ఒక కాలువ నిర్మించడానికి టెండర్లు పిలిచినట్లు స్వామివారి ప్రసాదానికి కూడా టెండర్లు పెట్టడం ఘోరం. వ్యాపార సంస్థలు ఏవైనా లాభాపేక్షకే పని చేస్తాయి. అక్కడ దేవుడైనా, దయ్యమైనా ఒకటే. పాపభీతి ఉంటేనే ఇలా ఉంటే, పాపభీతి లేని వ్యాపార సంస్థల పరిస్థితి వేరేగా చెప్పక్కర్లేదు. ఆపదమొక్కులవాడని, అనాథ శరణాగత రక్షకుడని ఏడుకొండలకు చేరుకోవడం కోసం మనం ఇక్కడ నానా తిప్పలూ పడతాం. ఒక్కసారి కొండెక్కితే అక్కడి సిబ్బంది చేతివాటాలు, దోపిడీలు ఎలా ఉంటాయో వెంకన్న భక్తులకు తెలియంది కాదు. సాక్షాత్తు స్వామి సన్నిధిలోనే పరిస్థితి ఇలా ఉంటే, స్వయంగా స్వామి నోట్లో పెట్టని ప్రసాదం కోసం సరఫరా చేసే దినుసుల విషయంలో వ్యాపార సంస్థలు ఎలా ఉంటాయో చెప్పనక్కర్లేదు. రూ.320 తీసుకొని కేజీ నెయ్యి సరఫరా చేసిన కర్ణాటక సంస్థే కాదు, అంతకు ముందు ప్రభుత్వాల్లో సరఫరా అయిన నెయ్యిని తీసుకున్నా బహుశా ఇదే రిపోర్టు వచ్చివుండేదేమో. ఇంతకీ ఈ రూ.4,200కి కిలో నెయ్యి అమ్ముతున్న ఎమరాల్డ్ సంస్థ యజమాని పేరు చెప్పలేదు కదూ.. ఆయనే మేకపోతుల విజయ రామ్. ప్రకృతి వ్యవసాయ ప్రచారకుడు. సుభాష్ పాలేకర్ వ్యవసాయ విధానాన్ని రెండు రాష్ట్రాల్లో ప్రచారం చేస్తున్న వ్యక్తి. ఈ పేరుతో సోషల్ మీడియాలో కొడితే ఆయన ఇంటర్వ్యూ లేని మీడియా లేదు.

# 'ఐపీఎస్' బాధితులు జిల్లాలోనే అధికం

(మొదటిపేజీ తరువాయి)

పెట్టుకోవడం తప్ప ఎవరిని నిందించాలో అర్థంకాక తలలు పట్టుకుంటున్నారు.

**ఇంటి నుంచే రూ. లక్షల్లో ఆదాయం..**

ఇంటి వద్ద ఉంటూ రూ.లక్షల్లో ఆదాయం పొందవచ్చని వాట్సాప్‌ల్లో, సోషల్ మీడియాలో వచ్చిన ప్రకటనలతో అనేక మంది గృహిణులు, ఉద్యోగులు ఎగబడి ఖాతాదారులుగా చేరి చిన్న మొత్తాలను పెట్టుబడి పెట్టారు. వాటి రిటర్న్ ప్రతి వారానికి వారం ఐపీఎస్ వాలెట్ ద్వారా విత్ డ్రాకు అవకాశం కల్పించడంతో మొదటి రెండు పర్యాయాలు ప్రకటనలో చెప్పిన మాదిరిగా రిటర్న్ రావడంతో వారంతా ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టడం, మరికొందరితో పెట్టుబడి పెట్టించడం ప్రారంభించారు. జూన్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన ఐపీఎస్ సంస్థ ఈ నెల 13 నాటికి లక్షల్లో ఖాతాదారులుగా చేరారు. వరుసగా మూడు రోజులు సెలవులు రావడం, ఆ తర్వాత విత్‌డ్రా సమయాన్ని రెండు నుంచి 5 రోజులకు పెంచడం, అంతకు ముందు వారం పెట్టిన విత్‌డ్రాలు ఖాతాల్లో జమ కాకపోవడంతో మోసపోయారని గుర్తించారు. ఇప్పటికీ ఐపీఎస్ యాప్ ఖాతాదారుల వాట్సాప్ గ్రూపుల్లో కొందరు వాయిస్ మెసేజ్‌లు పెట్టి ఆందోళన చెందవద్దని టాస్క్ పూర్తిచేయకుంటే ఐడీని శాశ్వతంగా రద్దు చేస్తారని చెబుతున్నారు. గురువారం నుంచి మూడు విత్ డ్రాలకు అవకాశం ఇచ్చారని, కొత్త ఖాతాదారులను చేర్చుకోవద్దని సంస్థ నుంచి ఆదేశాలు వచ్చాయని చెబుతున్నారు. దీన్ని కొందరు ఖండిస్తుండగా మరికొందరు సమర్థిస్తూ గుడ్డిగా నమ్మి యాప్‌లో వచ్చే టాస్క్‌లను పూర్తిచేస్తున్నారు. లేదంటే ఐడీ పోతుందని, దీనివల్ల ఖాతాలో వాలెట్‌లో ఉన్న మొత్తం విత్ డ్రాకు అవకాశం ఉండదని చెబుతున్నారు.

**మెసేజ్‌ల ద్వారా ప్రచారం**

అయితే కమీషన్ ఏజెంట్ల గ్రూపుల్లో మాత్రం సంస్థ నుంచి వచ్చే మెసేజ్‌ల్లో పూర్తిస్థాయిలో అకౌంట్లు వివరాలు సమర్పించకుండా ఉన్న వాటిని ఫేక్‌గా గుర్తించి మెంబర్‌షిప్ స్థాయి డిపాజిట్‌ని ఏడు పనిదినాల్లో ఐపీఎస్ యాప్‌కు ఇచ్చిన అకౌంట్‌కు జమ చేస్తున్నట్టు పెట్టారు. దీంతోపాటు ఖాతాను యాక్టివేట్ చేయడానికి, ఇచ్చిన టాస్క్ పూర్తి చేయడానికి మరో గంట సమయం మాత్రమే మిగిలివుందని సందేశం ద్వారా కమీషన్ ఏజెంట్లకు పేర్కొన్నారు. యాక్టివేషన్ విధానాన్ని పూర్తిచేయడానికి హైరింగ్ మేనేజర్‌ను వీలైనంత తొందరగా సంప్రదించాలని ఏజెంట్లకు సూచించారు. యాక్టివేషన్ పూర్తిచేసిన తర్వాత ప్రతి ఏజెంట్ వర్క్ అకౌంట్ రెగ్యులారిటీ ఏజెన్సీ ద్వారా చట్టబద్ధత కలిగివుండడంతో పాటు శాశ్వతంగా ఉపయోగించే అవకాశం ఉంటుందని సందేశంలో పేర్కొన్నారు.

**ఖాతాలను తొలగించామంటూ సందేశం**

నాస్డాక్ స్టాక్ ఎక్స్చేంజ్‌లో కంపెనీ లిస్టింగ్ కోసం గురువారం ఉదయం దరఖాస్తు చేసినట్టు గ్రూపుల్లో మెసేజ్ పెట్టారు. దీనిలో ఉద్యోగులందరికీ కంపెనీ వ్యక్తిగత ప్రమాణీకరణ పని విజయవంతంగా పూర్తయిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఐపీఎస్ ఉద్యోగులందరి వర్క్ ఖాతాల అసలు పేరును ప్రమాణీకరణగా సేకరించి లిస్టింగ్ అప్లికేషన్‌ను సమర్పించినట్టు ప్రకటించారు. లిస్టింగ్ ప్రక్రియ అయితే కంపెనీ కొత్త ప్రయాణాన్ని ప్రారంభించడానికి ఒక మందుగా భావిస్తున్నట్టు సందేశంలో పేర్కొన్నారు. దీని కోసం అందరూ వేచివుండాలని తెలుపుతూ చాలా విచారకరమైన విషయాన్ని ప్రస్తావిస్తున్నట్టు పేర్కొన్నారు. కంపెనీ నుంచి వివరణాత్మక గణాంకాల తర్వాత వ్యక్తిగత కారణాల వల్ల ఖాతాలను విజయవంతంగా యాక్టివేట్ చేయలేని ఉద్యోగులు తక్కువ సంఖ్యలో ఉన్నారు. కంపెనీ నిబంధనల ప్రకారం వారి ఖాతాలను తొలగిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇందుకు ఉద్యోగులకు సంస్థ క్షమాపణలు, ప్రగాఢ విచారం వ్యక్తం చేస్తుందని సందేశంలో పేర్కొన్నారు. కంపెనీ లిస్టింగ్ ప్రక్రియ సజావుగా సాగడాన్ని నిర్ధారించుకోవడానికి వివిధ అంశాలను పరిశీలించిన తర్వాతే కంపెనీ వర్క్ ఖాతా డేటాను తొలగిస్తున్నట్టు తెలిపారు. ఖాతాలను యాక్టివేట్ చేయని ఉద్యోగుల మెంబర్‌షిప్ స్థాయి డిపాజిట్ ఏడు పని దినాల్లో కార్యాలయ ఖాతాకు జతచేసిన బ్యాంక్ ఖాతాకు తిరిగి చెల్లించనున్నట్టు తెలిపారు. కంపెనీ లిస్టింగ్ తర్వాత తమ ఉమ్మడి ప్రయత్నాలతో సంస్థ భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉంటుందని నమ్ముతున్నామంటూ ముగించారు.

## ఆధునిక సమాజ సంస్కర్త గురజాడ

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఆధునిక సమాజ గతిని తన రచనలతో నిర్దేశించిన మహాకవి గురజాడ వెంకటప్పారావు అని వక్తలు కొనియాడారు. గాంధీ మందిరంలో మహాకవి గురజాడ 162వ జయంతి వేడుకలు శనివారం జరిగాయి. గురజాడ విగ్రహదాతలు డాక్టర్ జామి భీమశంకర్, పత్తి సుమతితోపాటు ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు కొంచాడ సోమేశ్వరరావు, సురంగి మోహనరావు, గాంధీ మందిర బృందం గురజాడ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందేళ్ల క్రితమే నేటి సమాజ స్థితిగతులను దిశానిర్దేశం చేసేలా గురజాడ రచనలు చేశారన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత్రి పత్తి సుమతి రచించిన గురుజాడ పంచాక్షరి పుస్తకాన్ని డాక్టర్ సోమేశ్వరరావు, బరాటం లక్ష్మణరావు, సురంగి మోహనరావు, పైడి హరనాథరావు, నిష్టల నరసింహమూర్తి బృందం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పందిరి అప్పారావు, మెట్ట అనంతంభట్లు, మహిబుల్లా ఖాన్, కొంక్యాన మురళీధర్, నక్క శంకరరావు, తర్లాడ అప్పలనాయుడు, కొమ్ము రమణమూర్తి, గుత్తు చిన్నారావు, సాలిహుందాం రవికుమార్, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామసభలు సమర్ధవంతంగా నిర్వహించండి

(సత్యంన్యూస్, ఆమదాలవలస)

అక్టోబర్‌లో ప్రభుత్వం నిర్వహించే గ్రామసభలను సమర్ధవంతంగా నిర్వహించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సరుబుజ్జిలి మండల శాఖ మండల పరిషత్ అధికారులకు విజ్ఞప్తి చేసింది. ఈమేరకు శనివారం వేదిక సమన్వయకర్తలు ధవళ సింహాచలం, తలగాపు ధనుంజయరావుల నేతృత్వంలో మండలపరిషత్ పరిపాలనాధికారి బీవీ ప్రసాదరావుకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు 791 ప్రకారం అజెండా ప్రాప్తికి సవరణను రూపొందించాలని, సచివాలయ సిబ్బంది ద్వారా ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించాలని, సభ నిర్వాహణను వీడియో రికార్డింగ్ చేయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక సభ్యులు బగ్గు అప్పలరాజు, జనపాల సతీష్, వెలమల భార్గవ్, పేడాడ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత వ్యక్తిత్వాలను అలవర్చుకోవాలి

(సత్యంన్యూస్, ఆమదాలవలస)

విద్యార్థులు నైతికవిద్య నేర్చుకొని ఉన్నత వ్యక్తిత్వాన్ని అలవర్చుకోవాలని జిల్లా యువజన సర్వీసుల శాఖ సెట్‌శ్రీ జిల్లా మేనేజర్ వి.వి. అప్పలనాయుడు అన్నారు. సెట్‌శ్రీ ఆధ్వర్యంలో శనివారం రొట్టవలస హైస్కూల్ ప్లస్‌లో వర్క్‌షాప్ నిర్వహించారు. వక్తగా పాల్గొన్న ఆస్కాస్ సేవాసంస్థ అధ్యక్షులు బొంగు సత్యనారాయణ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై దిశానిర్దేశం చేశారు. ప్రధానోపాధ్యాయులు కె.రామకృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు టెన్త్, ఇంటర్ విద్యార్థులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

(సత్యంన్యూస్, టెక్కలి)

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం కోటబొమ్మాళి తన క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటిని సత్వరం పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. అంగన్వాడీల భవనాలు నిర్మాణం అసంపూర్తిగా ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకురాగా, నిధులకు సంబంధించిన వివరాలు ఐసీడీఎస్ శాంతిశ్రీకి వివరాలపై ఆరా తీశారు. ఒకటి రెండు రోజుల్లో నిధుల కోసం వివరాలు ప్రభుత్వానికి పంపిస్తామని చెప్పారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలను నుంచి ప్రజలు, నాయకులు మౌలిక సదుపాయాలు, ఉద్యో అవకాశాలు కల్పించమని మంత్రికి వినతులు అందజేశారు.

## పాఠశాల విద్యార్థులకు కంటిపరీక్షలు

(సత్యంన్యూస్, సంతబొమ్మాళి)

జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో జగన్నాధపురం జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో 100 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అధికారి ఎంఆర్‌కే దాస్, ప్రధానోపాధ్యాయులు పివి పద్మావతి, ఎంఎల్‌హెచ్‌పిఎల్ సంతోషి, ఆరోగ్య కార్యకర్త కె.నరసమ్మ, ఆశా కార్యకర్తలు వై.నీలవేణి, వై.కోటేశ్వరమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## హామీలు నెరవేర్చలేక వెంకన్న స్వామిపై రాజకీయాలు

(సత్యంన్యూస్, ఆమదాలవలస)



ఇచ్చిన హామీలు నెరవేర్చలేక సాక్ష్యాత్తు తిరుమల వెంకటేశ్వర స్వామిపై రాజకీయాలు చేసి, హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు చంద్రబాబు, ఎల్లో మీడియా కలిసి పన్నిన కుట్ర అని వైకాపా ప్రచార విభాగం జోనల్ ఇన్‌ఛార్జి చింతాడ రవికుమార్ ధ్వజమెత్తారు. ఆమదాలవలస జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ చంద్రబాబు 100 రోజుల పాలన రాజకీయ కక్ష సాధింపు, హత్యలు, మహిళలపై అత్యాచారాలు, అక్రమాలు, దోపిడీలతో ఉంది తప్ప ప్రజలకు చేసిన మంచి ఏమి లేదని, ఇది ముంచే ప్రభుత్వమని రవికుమార్ అన్నారు. చంద్రబాబు తన రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రాష్ట్ర సంపదను అంతా మునిగిపోయే అమరావతిలో పోస్తున్నారని, రాష్ట్ర ప్రజానీకం ఇప్పటికైనా వారి దుష్ట ఆలోచనలు, చంద్రబాబు, ఎల్లో మీడియా ఆటలను అర్థం చేసుకోవాలన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు రాష్ట్రమంతా తిరిగి పేదలకు ఇచ్చిన హామీలు ఇప్పుడు ఏమయ్యాయని ప్రశ్నించారు. చంద్రబాబుకు ధైర్యం ఉంటే తిరుమల ప్రసాదం విషయంలో సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపించాలని, అప్పుడు నిజాలు బయటకు వస్తాయని రవికుమార్ అన్నారు. సమావేశంలో కొప్పల ఈశ్వరరావు, అన్నెపు క్రిష్ణ, రాఘవేంద్రరావు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



పీకే ఎంటర్‌టైన్‌మెంట్ ప్రజెంట్స్ ప్రొడక్షన్ నెంబర్-4 మధుర విహారిలో ఇండిపెండెంట్ మూవీ టీజర్, పోస్టర్ శుక్రవారం సాయంత్రం వీ-1 రెస్టారెంట్లో విడుదల చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన పీజేకే మూవీ క్రియేషన్స్‌లో రాబోతున్న 'ఎంత పని చేసావ్ చంటి' అనే మూవీలో హీరోయిన్‌గా యాక్ట్ చేసిన శ్రీకాకుళానికి చెందిన నిహారిక కేశవ్, ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లూయెన్సర్ రాయల్ మెక్ రమణ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. కార్యక్రమంలో మూవీ ప్రొడ్యూసర్, హీరో ప్రసాద్ సతివాడ, డైరెక్టర్ విశ్వచైతన్య నల్లి, 7వ వార్డు ఇన్‌ఛార్జి రొక్కం భాస్కర్, రమేష్ నారాయణ, బాబూరావు మాస్టారు, గ్యాంగ్ స్టార్ హీరో తేజ, ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్స్, పీకే ఎంటర్‌టైన్మెంట్ టీం సభ్యులు పాల్గొన్నారు.

- సత్యంన్యూస్, శ్రీకాకుళం

## ఆరు అబద్ధాలతో చంద్రబాబు అధికారంలోకి వచ్చారు

(సత్యంన్యూస్, టెక్కలి)

ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు అబద్ధాలు, లెక్కలేనన్ని మోసాలతో చంద్రబాబు అధికారంలోకి వచ్చారని వైకాపా ఇన్‌ఛార్జి పేరాడ తిలక్ ఆరోపించారు. శనివారం నందిగాంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడారు. 100 రోజుల్లో రూ.44వేల కోట్లు అప్పులు తెచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. విజయవాడను ఉద్దేశపూర్వకంగా వరదలతో ముంచేశారని ఆరోపించారు. సూపర్ 6 హామీలపై ప్రజల్లో వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికి తిరుపతి లడ్డూ అపవిత్రం చేశారంటూ చంద్రబాబు కొత్తనాటకం ప్రారంభించారని దుయ్యబట్టారు. హామీల్లో ఒక్కటైనా అమలు చేయలేకపోయారని ఆరోపించారు. చంద్రబాబు 100రోజుల పాలనలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. టెక్కలిలో ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోయాయని, టెక్కలిలో గెలిచిన మరుక్షణం నుంచే ఇసుక దోపిడీకి దిగారని ఆరోపించారు. మూలపేట పోర్టు పనులు ఎందుకు నిలిపారో మంత్రి అచ్చెన్నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు పోర్ట్ చుట్టూ, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు భోగాపురం ఎయిర్‌పోర్టు చుట్టూ తిరుగుతున్నారని ఆరోపించారు. సమావేశంలో ఎంపీపీ నడుపూరి శ్రీరామూర్తి, చిన్ని జోగారావు, పార్టీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవకుల నగర సంకీర్తన

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

కలెక్టర్ బంగ్లా దరి నాగావళీ నదీ తీరాన ఉన్న శ్రీకళ్యాణ వేంకటేశ్వర దేవస్థానంలో శనివారం ప్రాతఃకాలంలో శ్రీవారి సేవకులతో నగర వీధుల్లో హరినామ సంకీర్తనలు చేశారు. ఆలయ అర్చకులు బూరాడ వంశీస్వామితో శ్రీవారు,అమ్మవార్లకు విశేష అలంకరణ జరిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రాసాద వితరణ చేశారు. సాయంత్రం శ్రీవారికి ప్రీతికరమైన నక్షత్ర, కుంభ, నేయి, కర్పూర, నవనీత పంచహారతులు, భజానాది కార్యక్రమాలు, చివరిగా పవళింపు సేవ నిర్వహిస్తున్నట్టు ఆలయ గౌరవ అధ్యక్షులు లోకనాధం నందికేశ్వరరావు, అధ్యక్ష, కార్యదర్శిలు మర్రి యోగేశ్వరరావు, బెహరా నాగేశ్వరరావులు తెలిపారు.



Printed by N.V.S. prasad, at Srikakulam and published by SATYAM PRINTERS, plot No. 8, Santamma colony, Srikakulam- 532001, Andhrapradesh on behalf of SANCHALANA SAYANKALA PATRIKA SATYAM, Srikakulam. Editor N.V.S. Prasad, Srikakulam, Andhra Pradesh. APTEL No. 2005/17967. Postal Reg. No. D/RNP/SKL-12/12-15.